# World Glaucoma week celebration 11-03-2021

## ఎయిమ్స్‌లో వరల్డ్ గ్లూకోమా వీక్ డే

**బీబీనగర్ :** మండల కేంద్రంలోని ఎయిమ్స్ వైద్య కళాశాలలో గురువారం వరల్డ్ గ్లూకోమా వీక్ దినోత్సవం నిర్వహించారు. ఎయిమ్స్ డీన్ నీరజ్ అగర్వాల్, వైద్య నిపుణులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నీటి కాసుల వ్యాధి, కంటిచూపు కోల్పోకుండా తీసుకోవాల్సిన చేయాల్సిన చికిత్సలు, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నేత్ర వ్యాధుల ద్వారా వచ్చే అనర్థాల గురించి వివరించారు. నేత్ర వైద్య నిపుణులు సిద్ధారామ్ జయంతి, రాఘవేంద్రరావు, సాయివిజిత, తేజస్విని, మెడికల్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీన్, వైద్యులు

సాక్షి
SAKSHI TELUGU DAILY
Fri, 12 March 2021
https://epaper.sakshi.com/c/59033128

# నీటి కాసుల వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి




మాట్లాడుతున్న ఎయిమ్స్ డీన్ నీరాజ్ అగర్వాల్

**బీబీనగర్ మార్చి11(ప్రభ న్యూస్)** : నీటి కాసుల వ్యాధిని త్వరగా గుర్తించి కంటిచూపు కోల్పోవకమునుపె సకాలంలో డాక్టర్, ఆరోగ్య సిబ్బంది చికిత్స ప్రారంభించినట్లు ఐతే ఈ వ్యాధి బారిన పడకుండా ఎంతో మందికి మేలు జరుగుతుందని ఎయిమ్స్ డీన్ నీరాజ్ అగర్వాల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో వరల్డ్ గ్లూకోమా వీక్ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నీటి కాసుల వ్యాధి పై అవగాహన కల్పించారు. వ్యాధి గురించి, గుర్తించకపోవడం వల్ల కలిగే అనర్దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్య నిపుణులు సిద్ధరామ్ జంతి, రాఘవేంద్రరావు, డాక్టర్ సాయి విజిత, తేజస్విని, మెడికల్ సూపరింటెండెంట్ కళ్యాణి, డాక్టర్ రాహుల్ నారంగ్, డాక్టర్ శ్యామల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ
Fri, 12 March 2021
https://epaper.prabhanews.com/c/59026015

# కంటి వ్యాధులపై అవగాహన అవసరం

## ❒ ఎయిమ్స్ డీన్ నీరజ్ అగర్వాల్

బీబీనగర్, న్యూస్‌టుడే: కంటి వ్యాధులపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని ఎయిమ్స్ డీన్ నీరజ్ అగర్వాల్ తెలిపారు. గురువారం బీబీనగర్ ఎయిమ్స్‌లో కంటి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో చేపట్టిన 'ప్రపంచ గ్లాకోమా వీక్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. నీటి కాసుల వ్యాధి గురించి అవగాహన కల్పించారు. వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కంటి వైద్య నిపుణులు సిద్ధారామ్ జయంతి, రాఘవేందర్‌రావు, సాయి విజిత, తేజస్విని అంతర్వేది, మెడికల్ సూపరింటెండెంట్ కల్యాణి, రాహుల్‌నారంగ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



**జ్యోతి వెలిగించి ప్రపంచ గ్లాకోమా వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఎయిమ్స్ డీఎన్ నీరజ్ అగర్వాల్**